నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
17 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## ఏం తినలేం.. ఏం కొనలేం
## మండుతున్న ధరలు
## ఏ వస్తువును తాకిన ధరల సెగ

# తినాలా.. చావాలా..?

మన ఏం కొనేటట్టు లేదు..ఏ తినేటట్టు లేదు ధరలిట్ట మండుతన్నయ్ నాగులో నాగన్న.. నాలు గు దశాబ్దాల కిందటి ఒక సినిమాలోని పాట ప్రధాని నరేంద్రమోడి పాలనలో నేటి నిత్యావసర సరుకుల మార్కెట్‌కు అతికినట్టు సరిపాయింది. మార్కెట్‌లో వంట నూనెలు, మటన్ గుడ్లు ఒకటేమిటేమిటి ఏ వస్తువును ముట్టుకున్నా ధరలుసెగలుకక్కుతున్నాయి. నిరుపేద మధ్య తరగతి కుటుంబాలు నిత్యావసర సరుకులు కొనలేక అర్ధాకలితో అలమటించాల్సిన పరిస్థితులుపుట్టుకొస్తున్నాయి. మార్కెట్‌లో మండిపోతున్న ధరల కారణంగా పాలు, పప్పు, గుడ్లు, మాంసం వంటి పౌష్టికాహారాన్ని అందించే సరుకులు కొనలేక నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు పోషకాహార లోపాలతో బక్కచిక్కిపోతున్నట్టు జాతీయ ఆరోగ్య సంస్థ సర్వే లు వెల్లడిస్తున్నాయి.

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఒక వైపు చైనా జనాభాను దాటేశామని , ప్రపంచంలో భారత్ అతిపెద్ద జనాభా ఉన్నదేశంగాఅవతరించిందనిచంకలుగుద్దుకుంటున్న మోడీ మరోవైపు మాల్ దేశంలో బారిన పడుతున్న 65శాతం జనాభా గురించి పట్టించుకోవటం లేదన్న విమర్శలువెల్లు వెత్తుతున్నాయి. కేంద్రంలో ప్రధాని పగ్గాలు చేపట్టేనాటికి, ఇప్పటికి సరుకుల ధరలు చూస్తే 50 నుంచి75శాతానికి పెరిగిపోయాయి. కొన్ని రకాల ధర లు వంద శాతం పెరిగాయి. మరికొన్ని వందశాతం దాటేశాయి. చాయ్ వాలా ప్రధాని అయితే సామాన్యుల కష్టాలు తొలగి పోతాయన్న భారతీయ జనతాపార్టీ పెద్దలు ఎన్నికల సభల్లో ప్రజలకు కల్పించిన భ్రమలు క్రమేపి తొలగిపోతున్నాయి. నింగిలోకి రాకెట్‌లో దూసుకుపోతున్న నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల ప్రధాని మోడి అచ్చేదిన్ ప్రకటనల డొల్లతనాన్ని బయటపెడుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు నిత్యావ సరంగా ఉన్న వంటగ్యాస్ 2014లోరూ.399ఉండగా నేడు ఇది రూ.870కు పెరిగిపోయింది. పెట్రోల్ ,డీజిల్ ధరల పెరుగులమంటపుట్టిస్తున్నాయి.2014లో రూ.27ఉన్న కిలో బియ్యం నేడు రూ.52పైగానే ఉంది. వంట నూనెలు రూ.83నుంచి రూ.120కి చేరాయి. గోధుమ పిండి కిలో రూ.22నుంచి రూ.60కు పెరిగిపోయింది. చక్కెర కిలో రూ.24నుంచి రూ.55కు చేరింది.

మిగతా 3లో..

# ఉల్లాస్‌ను విజయవంతం చేయాలి



- నిరక్షరాస్యులు అక్షరాసులుగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి ఆదేశం
- అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వయోజన (15 సంవత్సరాలు నిండిన) నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో నిర్దేశించిన ఫలితాలు సాధించేలా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసనం, అవగాహన (ఉల్లాస్) జిల్లా స్థాయి కమిటీ కన్వర్జేన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా ఉల్లాస్ (సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసనం, అవగాహన) అనే కార్యక్రమం ద్వారా సమాజంలో ఉన్న అక్షరాస్యులు కాని వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో ఈ నూతన పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉల్లాస్ యొక్క ముఖ్య లక్ష్యాలు ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన మరియు కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమేనని అన్నారు. అలాగే వృత్తి నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక విద్య సమానత్వాన్ని అందించడంతోపాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం తదితర కార్యక్రమాలు ఉల్లాస్

మిగతా 3లో..

# పట్టణాలకు ధీటుగా పల్లెల అభివృద్ధి



- తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ వెల్లడి
- గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం
- సిసి రోడ్లు, డ్రైన్లు, మంచినీటి వసతులు కల్పిస్తాం
- మోతడకలో ఘనంగా పల్లె పండుగ ఉత్సవం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలలో కూడా పట్టణ ప్రాంతాల్లో ఎలాంటి వసతులు వున్నాయో అలాంటి సౌకర్యాలు కల్పించడానికి సీసీ రోడ్లు , డ్రైన్లు , మంచినీటి సరఫరా , ఇంటింటికి కుళాయి వంటి వసతులు కల్పించాలనే ప్రణాళికతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం తాడికొండ మండలం మోతడక గ్రామంలో నిర్వహించిన " పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాలు "

మిగతా 3లో..

## 18 నుండి జిల్లా స్థాయి చదరంగం పోటీలు



**గుంటూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో గుంటూరులోని చౌత్రా సెంటర్లో గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో అండర్ 14 అండర్ 17 బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ఈనెల 18వ తేదీ ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎం రవికుమార్ , ఉర్దూ గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ షేక్ మొహమ్మద్ ఖాసిం బుధవారం మీడియా ప్రారంభంలో తెలిపారు . ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నుండి అండర్ 14 అండర్ 17 పోటీలలో విజేత లుగా ఉన్న బాల బాలికలు ఈ పోటీలో పాల్గొనుటకు అర్హులుగా ఉన్నట్లు ఈ పోటీ లో విజేత లను జిల్లా స్థాయి కి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. చెస్ బోర్డ్, కిట్ ను,వాళ్లే తెచ్చుకోవాలని , విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాలల నుండి వయో నిర్ధారణ ధృవ పత్రం ఆధార్ జిరాక్స్ కాపీ, స్టడీ సర్టిఫికెట్ తెచ్చుకోవాలని కోరారు.

## నేటి నుంచి జరగాల్సిన దూరవిద్య పరీక్షలు వాయిదా

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రం గురువారం (17వ తేదీ) నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన యూజీ, పీజీ పరీక్షలను వాయిదా వేసినట్లు దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిన అల్పపీడన ద్రోణి వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించని నేపథ్యంలో 17వ తేదీ నుంచి జరగాల్సిన మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశామని, ఈనెల 27 నుంచి జరగాల్సిన రెండవ సెమిస్టర్, నాలుగవ సెమిస్టర్ పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు . అలాగే వాయిదా పడ్డ 1వ, 3వ సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 17వ తేదీ నుంచి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల కోఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు విద్యార్థులకు ఈ సమాచారం చేరవేయాలని ఆదేశించారు.

## మండల గ్రామాల్లో పల్లె పండుగ.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో పల్లె పండుగ పంచా యతీ వారోత్సవాలు కొనసాగు తున్నాయి. పల్లె పండుగలో భాగంగా బుధవారం మండలం లోని పేరుకలపూడి , మో రంపూడి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని నాయ కులు అధికారులు నిర్వహించారు .ఉపాధి హామీ నిధులతో. కల్వర్టులు సిసి రోడ్లు డొంక రోడ్లు నిర్మాణానికి అర్చకులు వేదమంత్రాల నడుమ అధికారులు టెంకాయలు కొట్టి భూమి పూజ నిర్వహించారు. పేరుకలపూడి గ్రామంలో ఎనిమిది పనులకు 30 లక్షల రూపాయల రూపాయలు నిధులు మోరంపూడి గ్రామంలో రెండు పనులకు 15 లక్షల. రూపాయలు నిధులు తో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షురాలు కే.సంనే ని శ్రీ అనిత ,ఎంపీటీసీలు పసుపులేటి నాగచైతన్య, టి .అశోక్ ,సర్పంచ్ ఇతడి రమేష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం కళ్యం స్పిన్నింగ్ మిల్లులో చోరీకి పాల్పడిన ఇరువురు యువకులను బుధవారం నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల శారదా కాలనీకి చెందిన మిక్కిలి సందీప్, పఠాన్ మస్తాన్ వలి ఇద్దరూ అర్ధరాత్రి సమయంలో స్పిన్నింగ్ ఆఫీసులోకి గోడ దూకి వెళ్లారు. ఆఫీసు తాళాలు తొలగించి లోపల దాచిన రూ. 5.15 లక్షలు చోరీ చేశారు. వారి నుంచి చోరీ చేసిన సొత్తు తో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వంశీధర్ తెలిపారు. అలాగే మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధి వై సి ఆర్ ఓల్డ్ స్టోరేజ్ సమీపంలోని ఓ ఇంటి తాళాలు పగల కొట్టి కొంత నగదు అపహరించినట్లు సిఐ పేర్కొన్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన సిఐ తో పాటు హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుళ్లు మస్తాన్వలి, బిక్ష నాయక్, సాంబశివరావులను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

# వివిఐటిలో ఎక్సోషియా-2కే24 సాంకేతిక సదస్సు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా విద్యార్థి విభాగము ఆధ్వర్యంలో అక్టోబర్ 16,17 తారీఖులలో రెండురోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఎక్సోషియా 2కే24 సాంకేతిక వేడుకలను ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఏపి స్టేట్ సెంటర్ సెక్రటరీ డాఎం ఎమ్. ఎల్. ఎస్ దేవకుమార్ ప్రారంభించారు. రెండురోజులపాటు జరగనున్న ఈ సదస్సులో బ్లైండ్ ఫోటి డెడ్ సర్క్యూట్, సిగ్నల్ షపుల్, మిస్టరీ మ్యాచ్ మరియు ప్రాజెక్ట్ ఎక్స్ పో సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సాంకేతిక కళాశాలల నుండి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా? దేవకుమార్ మాట్లడుతూ విద్యార్థి విభాగాలలో సభ్యులు కావడం, సాంకేతిక సదస్సులలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం, అధునాతన సాంకేతిక విధానాలు అలవరుతాయని అన్నారు. సాంకేతిక సదస్సులలో విజేతలుగా నిలవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలను దక్కించుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఐటి



ప్రిన్సిపాల్ డా? వై. మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాఎం కె.గిరిబాబు, ఈఈఈ విభాగాధిపతి డాఎం ఎ. వి. నరేష్ బాబు, సంధానకర్త డా? సి. హెచ్ నాగసాయి కళ్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మంత్రిని కలిసిన ఫర్టిలైజర్స్ ,పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**గుంటూరు, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఫర్టిలైజర్స్' పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బుధవారం వ్యవసాయ శాఖ మాత్యులు కింజరపు అచ్చం నాయుడుని కలిసి ఎరువులు , విత్తనాలు పురుగుమందుల వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. వాటిని సానికూలంగా విని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ తరపున వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి ' కోశాధికారి కొత్తపల్లి విజయకుమార్ ఉపాధ్యక్షులు చెక్కా రవికుమార్' భీమవరపు శ్రీనివాస రెడ్డి ' కార్యవర్గ సభ్యులు బుర్ర ముక్కు సంజీవరెడ్డి పారేపల్లి వెంకట సత్యనారాయణ రావు, ఎం సురేష్ కుమార్ రెడ్డి అనంతపురం, వారు మంత్రి ని కలిశారు.

## మహిళా రైతులు ప్రధాన పాత్ర పోషించాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలో మహిళా రైతులు ప్రధాన పాత్ర పోషించాలని జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు కోరారు. గుంటూరు కలెక్టరేట్ రోడ్డు కృషి భవన్ లో బుధవారం "మహిళా రైతు దినోత్సవం" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ విభాగాల మహిళా రైతులు.. ప్రకృతి వ్యవసాయం నుండి విజయలక్ష్మి, ఉద్యాన పంటలు తరపున కమలమ్మ, పాడి పరిశ్రమ తరపున లక్ష్మి లను డి ఎ ఓ ఘనంగా సత్కరించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జరిపారు. కార్యక్రమంలో ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ డి వెంకటేశ్వర్లు, శాస్త్రవేత్త గంగాదేవి, డిపిఎం రాజకుమారి, శిక్షకులు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృధికి నిధులు కేటాయించండి: ఎమ్మెల్యే గళ్ళ మాధవి

### రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో భేటి అయిన ఎమ్మెల్యే



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృధికి కోసం నిధులు కేటాయించండని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యే గళ్ళ మాధవి కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ తో ఎమ్మెల్యే గళ్ళ మాధవి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలు మరియు చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి వివరించి,ఈ సమస్యల పరిష్కారానికి నిధుల సమస్య అడ్డంకిగా మారిందని, రాజధాని ప్రాంత నగరమయిన గుంటూరులో కనీస మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా, మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి రతన్ టాటా, విగ్రహావిష్కరించిన నాదెండ్ల



**తెనాలి మేజర్ న్యూస్:** ప్రపంచం గర్వించే గొప్ప వ్యక్తి రతన్ టాటా అని,సమాజ సేవతో రతన్ టాటా ముందు ఉండేవారని,ఎన్నో సంస్థలు స్థాపించరని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పట్టణం లోని ఆటోనగర్ లో దివంగత రతన్ టాటా విగ్రహావిష్కరించారు. ఈ సందర్భముగా మనోహర్ మాట్లాడుతూ,క్వాలిటీ ప్రొడక్ట్ అంటే టాటా అని,రతన్ టాటా ఎన్ని కుటుంబాలను ఆదుకున్నారని,సామాజిక స్ఫూర్తి భావితరాల గురించి అనేక గొప్ప కార్యక్రమాలు చేశారన్నారు.రతన్ టాటా విగ్రహ ఆవిష్కరణ మూలాన తెనాలి ప్రత్యేకత మరొకసారి చాటిచెప్పారురతన్ టాటా స్ఫూర్తిగా నింపుకొని ప్రతి ఒక్కరు పనిచేయాలని, డబ్బులు సంపాదించడమే కాదు వాటిని విరాళాలు రూపంలో ఇవ్వటం టాటా ని చూసి నేర్చుకోవాలని,టాటా ఇచ్చినన్ని విరాళాలు ప్రపంచంలోనే ఎవ్వరు ఇచ్చి ఉండరన్నారు.టాటా గొప్ప దాతగా నిలబడ్డారని,టాటా విగ్రహం ఆవిష్కరించటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కాటూరి వెంకటేశ్వరరావు మరిన్ని విగ్రహాలు తో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను అమరావతిలో రతన్ టాటా స్ఫూర్తితో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చెయ్యటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు.

## వీనుల విందుగా శాస్త్రీయ సంగీత కచేరి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజు స్వామి కళావేదికపై శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం 46వ వార్షికోత్సవాలు, వాగ్గేయకారుల సంగీత మహోత్సవాల సందర్భంగా బుధవారం జరిగిన శాస్త్రీయ సంగీత కచేరి ప్రేక్షకులు ఆ కట్టుకుంది. ప్రముఖ సంగీత విద్వాంసురా లు డివిఆర్ సీత త మ గాత్రధారణలో పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వయొలిన్ పై పి నందకుమార్, మృదంగంపై బి సురేష్ బాబు వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి వ ల్లూరు కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షులుఎస్ గిరిజా శంకర్ వై రాజ్యలక్ష్మి, ఫణి తేజ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించారు

# మాతృ మరణాలను అరికట్టాలి

## వైద్య శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్

**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్:** క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ మాతృ మరణాలు సంభవించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి వైద్యశాఖాధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలో గత ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు కొల్లిపర మండలం మున్నంగి , మంగళగిరి మండలం కొప్పురావురు కాలనీ , గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు , గుంటూరు తూర్పు మండలం గుంటూరువారితోట , రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంభవించిన ఐదు మాతృ మరణాలపై సంబంధిత వైద్య అధికారులు , బాధితుల బంధువులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పరిరక్షించేందుకు, వారు సుఖంగా ప్రసవించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, వాటిని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. మాతృ మరణాలపై కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో ఇదే తరహాలో మరణాలు జరుగకుండా మెరుగుపరచుకోవలసిన వైద్య సేవలపై నిపుణులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత కారణంగానే ఎక్కువగా ప్రసవాలు ప్రాణంతకంగా మారుతున్నందున గర్భం దాల్చిన మూడవ నెల నుండే వైద్యులు పర్యవేక్షణలో చికిత్స పొందాలని, వారిలో హిమోగ్లోబిన్, ప్లేట్ లెట్స్ పెరిగేలా మందులు ఇవ్వడంతో పాటు తీసుకోవలసిన పౌష్టికాహారం పై పూర్తి



అవగాహన కల్పించాలన్నారు. హై రిస్క్ గర్భిలను ముందుగానే గుర్తించి సమీపంలో వున్న జిల్లా ఆసుపత్రికి ట్యాగ్ చేయడంతో పాటు, ప్రసవానికి ముందుగానే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ప్రభుత్వం కల్పించిన ఉచిత రవాణా సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్ ఎం. మజీదాబి, డి ఐ ఓ డా. లక్ష్మా నాయక్, అసిస్టెంట్ డి యం అండ్ హెచ్ ఓ డా. అన్నపూర్ణ, ఎన్ సి డి ప్రాజెక్ట్ అధికారి డా. శ్రావణ్ బాబు, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అధికారి డా.రత్న మన్మోహన్, డివిల్ఏటిడి డా. బి.శ్రీనివాసులు, పీహెచ్ సి డాక్టర్లు, జీజీహెచ్ డాక్టర్లు, వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

---

## పట్టణాలకు ధీటుగా పల్లెల అభివృద్ధి

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ , గుంటూరు ఆర్డిఓ శ్రీనివాస రావు తో కలసి పాల్గొన్నారు. మొదట వందేమాతరం ప్రార్ధన గీతంతో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రూ.15 కోట్లతో 160 పనులు అన్ని గ్రామ ప్రాంతాల్లో చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. అక్టోబర్ 14 వ తేది నుండి 20 వ తేది వరకు పల్లె పండుగ - గ్రామ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధి హామి నిధులతోనే కాకుండా 15 వ ఆర్థిక ప్రణాళికా నిధులతో కూడా అన్ని అభివృద్ది పనులు గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ రోజు ఈ గ్రామంలో చాలా మంచి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసుకోవడం జరుగుతున్నదని , సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు గోడౌన్ ను రిపేర్ చేసి ఈ రోజు రెండవ సారి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ రోజు చేపడుతున్న శంఖుస్థాపన పనులను సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆగస్టు 23 వ తేదిన అన్ని గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఆ గ్రామాల్లో చేపట్టవలసిన ముఖ్య పనులను ఆమోదించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు శంఖుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ , వార్డు మెంబర్లు , జెడ్పీటీసీ లు , యంపీటీసీ లు కలసికట్టుగా ధృడ సంకల్పంతో పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలను పునర్జీవింప చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 14 వ తేది నుండి 20 తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మోతడక గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. అగ్రికల్చర్ గోడౌన్ ను రూ.4 లక్షల నిధులతో మరమ్మత్తులు చేపట్టి రెండవ దఫా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్సీ కాలనీలో యంపి లాడ్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి , దాత జంబుల సుబ్బారావు 7 లక్షల రూపాయలు సహాయంతో బీసీ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయితీలకు డబ్బులు ఎక్కడ



వున్నాయో తెలిసేది కాదని , పంచాయితీ సర్పంచ్ లు ధర్నాలు చేశారని గుర్తు చేశారు. పంచాయితీ నిధులు ఎవరో కాజేశారని కంప్లయింట్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ రోజు పంచాయితీలకు నిధులు అందుతున్నాయన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు వస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 14 వ తేది నుండి 20 వరకు ప్రతి గ్రామ పంచాయితీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా తాడికొండ మండలానికి రూ.75 లక్షలు , ఫిరంగిపురం మండలానికి రూ.75 లక్షలు , మేడికొండూరు మండలానికి రూ. 75 లక్షలు, తుళ్ళూరు మండలానికి రూ.75 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. రూ. 3 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇంతే కాకుండా గ్రామ పంచాయితీ నిధులు , యంపి లాడ్ నిధులు , సాంఘీక సంక్షేమ శాఖ నుండి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందుతాయన్నారు. తన పదవీ కాలం పూర్తి అయ్యే నాటికి గ్రామాల్లో మొత్తం రోడ్లు , డ్రైన్లు , మంచినీటి పథకాలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ డ్వామా వి.శంకర్ , తాడికొండ మండల తహశీల్దార్ నాసరయ్య , యంపీడీఓ సమతా వాణి , గ్రామ సర్పంచ్ యడ్లపల్లి పార్వతి , యంపీటీసీ కంచర్ల సాంబశివరావు , గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కంచర్ల శివరామయ్య , మండల క్లస్టర్ ఇన్ చార్జ్ యడ్లపల్లి సాంబశివరావు , మండల పార్టీ అధ్యక్షులు ప్రసన్న , జనసేన స్థానిక నాయకులు విజయశేఖర్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

## తినాలా..చావాలా.!!

(మొదటిపేజీ తరువాయి)

చింతపండు రూ.40నుంచి రూ180కి చేరింది. శనగపప్పు రూ.24నుంచి రూ.69కి, మినపప్పు రూ.32నుంచి సెంచరీ దాటేసి.125. కి. చేరింది.కందిపప్పు రూ.50నుంచి రూ.170కి ఎగబాకింది. బెల్లం అల్లంగా మారింది. నాణ్యతను బట్టి కిలో రూ.60పైగానే పలుకుతోంది. టీ పొడి ధరలు చుక్కలు తాకుతున్నాయి. ప్రకటనలతో ఊరించే పలు టీ బ్రాండ్ల టీపోడి అరకిలో ప్యాకెట్ధరరూ.280నుంచి రూ. 380వరకూ విక్రయిస్తున్నారు. 2014లో లీటరు పాలధర రూ.38నుంచి నేడు రూ.70.కి చేరుకుంది. పసిపిల్లలకుపౌష్టికాహారంగా ఉపయోడపడుతున్న పాలు ,పెరుగుతదితరపాల ఉత్పత్తుల ధరలు నిరుపేదలకుఅందనంతగా పెరుగుతున్నాయి.పెరుగు మాట ఎలా ఉన్నా ఈ వర్గాల ప్రజలు మజ్జిగ సైతం గ్లాసుల నుంచి చెంచాలతో వేసుకునే పరిస్థితులు ఉన్నట్టు చెబుతున్నారు.

**ఉడుకుతున్న మాంసం ధరలు..** ప్రోటీన్లతోదేహధారుధ్యతను పెంపొందించి శరీరానికి శక్తినిచ్చే మాంసం వినియోగం నిరుపేద కుటుంబాల్లో రానురాను తగ్గిపోంతోంది. అందుకు వీటి ధరల పెరుగుదలే కారణంగా చెబుతున్నారు. 2014నాటికి కిలో మటన్ రూ.300ఉండగా ఇది నేడు రూ.900కు చేరింది. మటన్ ధరల్లో పెరుగుదలే తప్ప తగ్గిన దాఖలాలు లేవంటున్నారు. చికెన్ ధరలు కూడా భారంగా మారుతున్నాయి. కిలో రూ.100లోపు ఉన్న చికెన్ నేడు రెండు వందలకు పెరిగిపోయింది. గుడ్లు సైతం అదేబాటలో ఉన్నాయి. రెండు రూపాయలు ఉన్న గుడ్డు నేడునాలుగురూపాయాలకు పెరిగిపోయింది. రిటైల్ లో గుడ్డు రూ.5కు చేరింది.

**వినోదము బరువే:** పగలంతా శ్రమించే దినసరి కార్మికులు, దినసరి కూలీలు వ్యవసాయ కార్మిక కుటుంబాలకు కాస్త మనసుకు ఉల్లాసం నింపే వినోదం కూడా బరువుగా మారింది. పేదల ఇల్లలో టీవిలు ఉన్నప్పటికీ వాటిని అలంకార ప్రాయంగాపెట్టుకోవాల్సివస్తోంది. ఛానళ్ల ధరలు కూడా పేద కుటుంబాలకు అందుబాటులో లేకుండా పెరుగుతున్నాయి. ఏటా చానళ్ల ప్రసారం కోసం సగటున రూ.3000 భరించేందుకు పేద కుటుంబాలుజంకాల్సివస్తోంది. నిత్యావసర ధరల పెరుగుదలలో కడుపు నిండా తిండి కరువై , సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు తిరుగుతున్నారు.

---

## భక్తిశ్రద్ధలతో చండీహోమం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం విశ్వశాంతిని కాంక్షిస్తూ చండీహోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఆలయ కమిటి అధ్యక్షుడు సిహెచ్. మస్తానయ్య, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రం ప్రారంభం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మార్చి 2025 లో జరగనున్న కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ఆన్లైన్ నమోదు కార్యక్రమం గుంటూరు నగరం పొన్నూరు రోడ్ లోని టార్గెట్ ఐఏఎస్ అకాడమీ కార్యాలయంలో ప్రారంభించినట్లు హైకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తమ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పట్టభద్రులకు ఓటు దరఖాస్తు ఫారం 18 నీ ఆన్లైన్ నమోదు చేస్తామన్నారు. 2019 మే లోగా ఏదైనా డిగ్రీ , డిప్లొమా పూర్తి చేసిన వారంతా ఓటు నమోదుకు అర్హులు అన్నారు. ఆసక్తిగల గ్రాడ్యుయేట్స్, డిప్లమా హోల్డర్స్ ఓటు నమోదు కొరకు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఒక ఫోటో , ఓటర్ కార్డు, ఆధార్ కార్డు మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి తో ఓటు నమోదు కేంద్రానికి వస్తే ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని గు మ్మ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## ఉల్లాస్‌ను విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

యొక్క ముఖ్య లక్ష్యాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎంపీడీవో అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో రెండు రోజుల్లోపు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోను, అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలో ఆయాలు, వాచ్ మెన్, కుక్ సర్వే చేసి వీరిలో నిరక్షరాస్యులైన వారిని నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలన్నారు. నిరక్షరాస్యులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర , జిల్లా, మండల స్థాయి శిక్షణలు పూర్తి చేసి నవంబరు 05 వ తేది నుంచి తరగతులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తరగతుల నిర్వహణకు పాఠశాలలోను, ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అనుకూలమైన గదులను గుర్తించాలన్నారు. డిజిటల్ కంటైంట్ తోను బోధన ఉన్నందున కంప్యూటర్, టీవీలు ఉన్న గదులను తరగతి గదులుగా గుర్తించాలన్నారు. నిరక్షరాస్యులకు 2024 నవంబరు 2 తేది నుంచి 2025 మార్చి 15 తేది నుంచి ప్రతి రోజు రెండు గంటలు పాటు 200 గంటల బోధన నిర్వహించాలన్నారు. మూడు సంవత్సరాల పాటు జరిగే ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా సమాజహితం కోసం ఉద్యోగులు, స్వచ్ఛంద సేవ సంస్థలు, సామాజిక కార్యకర్తలు ఉల్లాస్ కార్యక్రమంలో క్రియాశీల భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డీఆర్డీఏ, ఐసీడీఎస్, విద్యాశాఖ, పంచాయితీ, ఐ అండ్ పీఆర్ శాఖలు సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరక్టర్ బి జగన్మోహనరావు, డీఆర్డీఏ డీపీఎం మురళి, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి ఉమాదేవి, జిల్లా పంచాయితీ అధికారి సాయికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ, జీ ఎస్ డబ్ల్యు ఎస్ కృష్ణ, పౌర సంబంధాల అధికారి వై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం ఎన్డియే కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే గళ్ళ మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజలకు అండగా ఉండి,వారికి జవాబుదారి తనతో ఉండే ఏకయిక ప్రభుత్వం ఎన్డియే కూటమి ప్రభుత్వమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి పేర్కొనారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ... “మీరు ఏ సమస్యతో వచ్చారు” అని వారిని ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను వింటూ, సమస్యలు వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారికి రెఫర్ చేశారు. ప్రతి రోజు ప్రజలు పార్టీ కార్యాలయానికి వచ్చి అనేక సమస్యలు తెలియజేస్తున్నారని, ప్రజల నుంచి వచ్చిన వినతులన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## కారంపూడితండాకు చెందిన ఆర్.బాలాజీ నాయక్‌కు డాక్టరేట్

**డాక్టరేట్ అందించనున్న ఐకాన్ పీస్ అవార్డు కౌన్సిల్ సంస్థ**



**కారంపూడి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కారంపూడి తండాకు చెందిన ఆర్.బాలాజీ నాయక్ డాక్టరేట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ వారు ఈ అవార్డును నవంబర్ నెలలో ఢిల్లీలో నిర్వహించే వేడుకలలో బాలాజీ నాయక్ కు అవార్డు అందించనున్నారు. బాలాజీ నాయక్ గత నాలుగు సంవత్సరాల నుండి అయన చేసిన సోషల్ వర్క్, సెల్ఫ్ డిఫెన్స్ మరియు క్రీడాలలో బాలాజీ నాయక్ సేవలను గుర్తించి డాక్టరేట్ కు ఎంపిక చేయడం జరిగింది. చిన్న వయస్సులోనే ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని మీడియాతో బాలాజీ నాయక్ అన్నారు. బాలాజీ నాయక్ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని నెలలుగా సుమారు వెయ్యి మంది ఆడపిల్లలకు ఆత్మరక్షణ శిక్షణ ఇస్తూ క్రీడారంగంలో తనవంతు సహాయాన్ని అందిస్తూ ప్రోత్సాహిస్తూ ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. డాక్టరెట్ కు ఎంపికైన బాలాజీ నాయక్ కు పల్నాడు ప్రజలు ముఖ్యంగా కారంపూడి తండా వాసులు అభినందిస్తున్నారు.

## ఏపి అండ్ టీఎన్‌సీసీ డైరెక్టరేట్ అర్‌డిసీ సెలెక్షన్స్‌కు ఎన్‌ఈ సీ విద్యార్థులు




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ స్టేట్స్ యన్ సీ సీ డైరెక్టరెట్ ఆధ్వర్యంలో జరిగిన ఆర్ డి సీ సెలెక్షన్స్ కు నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ క్యాడేట్స్ ఎంపికాయ్యరని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. డ్రిల్ల్ విభాగంలో ఆర్. నిర్షిత, కె. హరీష్ అలాగే ఫ్లాగ్ ఏరియా డ్రాయింగ్ విభాగంలో బి. నీలిమలు ఎంపికయ్యారని కళాశాల యన్ సీ సీ అధికారి మేడికొండ రాజేష్ బాబు తెలిపారు. గత నెల గుంటూరు యన్ సీ సీ గ్రూవ్ చేపట్టిన సెలక్షన్స్ లో యన్ ఈ సీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి డైరెక్టరెట్ సెలక్షన్లో అర్హత సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా అంపికయినా విద్యార్థులను కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ చక్రవర్తి, కార్యదర్శి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ సునీల్ తదితరులు అభినందిచ్చారు.

## తెదేపా తీర్థం పుచ్చుకున్న నార్నెపాడు ఎంపీటీసీ



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** అధికార పార్టీలోకి వలసలు కొనసాగు తూనే ఉన్నాయి. తాజాగా ముప్పాళ్ళ మండల పరిధిలోని నార్నెపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు ఏసుమ్మ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎమ్మెల్యే.కన్నా లక్ష్మి నారాయణ స్థానిక నాయకుల సమక్షంలో ఏసమ్మ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి సహకరించాలని ఆమెకు సూచించారు.

## సింగరయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాసు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండల వైసీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య టిడిపి వాళ్ళ దాడిలో గాయపడి ఇటీవల కాలి కి ఆపరేషన్ చేయించుకుని మల్లవోలు కు వచ్చారు. మంగళవారం సాయంత్రం గురజాల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సింగ రయ్య ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆధర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఆయనను పరామర్శించిన వారిలో జడ్పిటిసి జె శివ యాదవ్, ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మద్దు ప్రసాద్, మాచవరం గ్రామ పార్టీ అధ్యక్షులు కావాటి కిషోర్, జి డి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వెలిసిన అనిల్ కుమార్, మల్లవోలు సర్పంచ్ బిట్రా కరుణమ్మ డేవిడ్, వైసిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ.881.61కోట్లు

- ఎంపీ లావు కృష్ణ దేవరాయలు
- కేంద్ర ప్రభుత్వానికి పల్నాడు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపిన ఎంపీ లావు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని కొండమోడు – పేరేచర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.881.61 కోట్ల నిధులు మంజూరు చేసిందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. బుధవారం ఉదయం ఢిల్లీలో అయన మాట్లాడారు. పల్నాడు జిల్లాలోని కొండమోడు – పేరేచర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర రవాణా %ఉ% రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ రూ. 881 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ రహదారిని కేంద్రం ప్రభుత్వంలోని భరత్ మాలా ప్రాజెక్టు నుండి ఎన్ హెచ్ (ఓ ) కిందకు మార్చి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. అయితే ముఖ్యమంత్రిగా కొణిజేటి రోశయ్య హయం నుంచి రోడ్డు నిర్మాణం త్వరలోనే అనే ప్రచారం సాగింది. కానీ నేటికీ కార్య రూపం దాల్చలేదు. ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు ఈ రోడ్డు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం తో పలుమార్లు చర్చించి నిధుల మంజూరుకి పట్టు పట్టారు. శ్రీకృష్ణ దేవరాయలు కృషితోనే జాతీయ రహదారిగా గుర్తింపు పొందిన ఈ రహదారికి ఇప్పుడు మంత్రి నితిన్ గడ్కరీ నిధులు మంజూరు చేశారు. మొత్తం 49.917.కిమీ. దూరం ఉన్న ఈ 4 లైన్ల జాతీయ రహదారి రూ. 881.61కోట్లతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.

## కబ్జా చెయ్యాలని చూస్తే చర్యలు తీసుకుంటాం : డీఎస్పీ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల విభాగము ద్వారా పట్టణంలోని హార్డ్ జూనియర్ కాలేజీ మరియు హైస్కూల్ కు చెందిన స్థలంలో టీఎస్ నెంబర్ 1544లో డీమార్ట్ ఎదురుగా అక్రమ నిర్మాణానికి ప్రయత్నించిన కొందరు వ్యక్తులపై ప్రిన్సిపాల్ జిపిజె స్టాఫ్ మణుగూరు జి డేవిడ్ లివింగ్‌స్టన్‌తో పాటు ప్రాపర్టీ ప్రొడక్షన్ కమిటీ ప్రెసిడెంట్ జంగాల నవ బాబు ద్వారా పల్నాడు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపైన స్పందించిన ఆర్డీవోతో పాటు డిఎస్పి నాగేశ్వరావు, మున్సిపల్ కమీషనర్ జస్వంతరావులు బుధవారం తమ సిబ్బందితో కాలేజీకి వెళ్లారు. కాలినడకతో కాలేజీ స్థలాన్ని సందర్శించారు. ఈ స్థలాన్ని ఏవరైనా ఆక్రమణ చెయ్యాలని చుస్తే అట్టి వారిపైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగనే గౌరవ హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం ఎవరు అక్రమాలు చేయడానికి వీలులేదన్నారు. ఎవరైనా అక్రమంగా దౌర్జన్యంగా స్థలాన్ని కబ్జా చెయ్యాలని చుస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




ప్రభుత్వ బీసీ వసతి గృహంలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు ఈరోజు చాంబర్ ఆఫ్ కామర్స్ వారి సహకారంతో ఎమ్మెల్యే నసీర్ దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక రాజా గారి తోట ప్రభుత్వ బీసీ వసతి గృహంలో ఉన్న 170 మంది విద్యార్థినిలు ఇటీవల ఎమ్మెల్యే నసీర్ వసతి గృహాన్ని సందర్శించినప్పుడు దుప్పట్లు పంపిణీ చేయవలసిందిగా కోరారు. చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులను సొంత బిడ్డలు వలె ఆదరిస్తుందని, ప్రభుత్వం కల్పించిన సదుపాయాలతో పాటు వారి యొక్క అవసరాలను తెలుసుకొని వాటిని నెరవేర్చటం తమ బాధ్యతగా భావించామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అడిగిన వెంటనే స్పందించి దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నసీర్ గారికి విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆతుకూరి అంజనేయులు, నాగిరెడ్డి, ప్రకాశరావు, పూర్ణచంద్రరావు, రాంబాబు, శివరామకృష్ణ, బండారు, సత్యం, నగేష్, గుడిపల్లి వాణి, వార్డెన్ లీల భాయ్ పాల్గొన్నారు.

## శ్రీ దత్తలో ఉచిత వైద్యసేవలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఉచిత సేవలు వరల్డ్ ఆస్టోఫోరోసిస్ డే సందర్భంగా, బుధవారం, శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వినుకొండ వారు, నిర్వహించు సుమారుగా 2000 రూపాయల విలువ గల బిఎండి అనగా ఎముకల దృఢత్వం తెలిపే పరీక్షను ఉచితంగా చేస్తున్నామని, శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్, ఎముకలు, కీళ్ల విభాగంలో పని చేస్తున్నటువంటి కొరివిపాడు అభిషేక్ లు తెలిపారు. బుధవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పాత్రికేయులతో తెలిపారు. వినుకొండ పరిసర ప్రాంత ప్రజలందరూ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, వారు కోరారు. ఈనెల 31 వరకు ఉంటుంది, కావున వినుకొండ పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ నెల 31 వరకు ఉన్న అవకాశాన్ని వినియోగించుకొని మీ యొక్క ఎముకల దృఢత్వాన్ని తెలిపే టెస్ట్ ద్వారా మీ ఎముకల దృఢత్వాన్ని తెలుసుకోవాల్సిందిగా కోరారు. కొరివిపాడు అభిషేక్ మాట్లాడుతూ ఈ టెస్టు ఎవరు చేయించుకోవాలి ఏ వయసు వారు చేయించుకోవాలి ఎప్పుడు చేయించుకోవాలి అని వివరాలను తెలియజేశారు. దీనిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారి యొక్క ఎముకల సామర్థ్యం ఏ విధంగా పెంపొందించుకోవచ్చు అనే దానిమీద డాక్టర్ అభిషేక్ .కే వివరించడం జరిగింది. వివరములకు: 9281107993, 9281107992 నెంబర్లను సంప్రదించవలసినదిగా వారు కోరారు.

# పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం : ఎమ్మెల్యే అరవిందబాబు




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే కూటమి ప్రభుత్వం పల్లె పండుగ పేరుతో గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని దొండపాడు, పెదరెడ్డి పాలెం, ములకలూరు, అగ్రహారం గ్రామాల్లో బుధవారం పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగు నీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్థామన్నారు. శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించా మన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీవో, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బండారుపల్లి విశ్వేశ్వర రావు, రంగిశెట్టి రామకృష్ణ, గంగుల పెద్దిరెడ్డి, పూదోటా సునీల్, చింతిరాల బాలు, కూరపాటి శ్రీనివాసరావు, అనంతరామయ్య , మక్కెన ఆంజనేయులు, రామారావు, చంద్రమౌళి, ఉమర్, నియోజకవర్గం టీడీపీ కూటమి నేతలు, మహిళలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయి - సీఎం చంద్రబాబు వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం మీడియాతో మాట్లాడారు. "ఒకేసారి ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చాం. పర్యాటక, ఐటీ, వర్చువల్ వర్కింగ్ పాలసీలు తీసుకువస్తాం. 'వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్‌ప్రెన్యూర్' నినాదంతో వెళ్తున్నాం. ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయి. యువత భవిష్యత్తులో పెనుమార్పులు తెస్తాయి" అని సీఎం వివరించారు.

**రాష్ట్రంలో ఐదుజోన్లలో ఇన్నోవేషన్ హబ్‌లు..**

"అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం. ఐదు జోన్లలో (విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ లేదా గుంటూరు, అనంతపురం) ఐదు ఇన్నోవేషన్ రతన్ టాటా హబ్‌లు వస్తాయి. ఆధునిక టెక్నాలజీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం. కొత్త పాలసీలతో ఏపీలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. నాలెడ్జ్ ఎకానమీకి ఏపీ ఇన్నోవేషన్ హబ్‌గా మారాలి. కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వొచ్చని చెప్పింది ఎన్టీఆర్. అది చేసి చూపించింది తెలుగుదేశం పార్టీ. నదుల అనుసంధానంతోనే ఏపీ అభివృద్ధి. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునర్ నిర్మించాల్సి ఉంది. భారీగా విదేశీ పెట్టుబడులు తీసుకురావాల్సి ఉంది. ఆదాయం పెంచి ప్రజలకు పంచాలన్నదే మా నినాదం. ఆక్వా కల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారవుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం. ఫుడ్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ మారుతుంది. దేశంలో తొలిసారిగా పరిశ్రమల డీకార్బనైజేషన్‌ను ప్రోత్సహిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రూ. 30లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యం...**

"జీరో బడ్జెట్, నేచురల్ ఫార్మింగ్‌కు ఏపీ చిరునామా. నవంబరు మొదటి వారంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుస్తాం. ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ వచ్చేలా మన ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతాం. గ్రీన్ ఎనర్జీ, నదుల అనుసంధానం, పోర్టులను కూడా అనుసంధానం చేస్తాం. 40 బిలియన్ డాలర్ల ఎగుమతులు.. రూ. 30లక్షల కోట్ల పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గేలా చర్యలు ఉంటాయి. విశాఖ నుంచి భావనపాడు వరకు రహదారి నిర్మిస్తాం. భావనపాడులో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం. ఉత్తరాంధ్రను కూడా పోర్టులు, టూరిజంతో అభివృద్ధి చెందేలా కార్యాచరణ. ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాం" అని సీఎం తెలిపారు.

## వేమవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని వేమవరం గ్రామంలో రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కే. రమమ్మా మాట్లాడుతు ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత ను రైతులకు తెలియజేసి ఆయిల్ పామ్ పంట పండించడానికి రైతులకు అవగాహన కల్పించారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉనికిని తెలుసుకోవడానికి లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని ఆర్థిక నష్ట పరిమితి దాటినట్లయితే పురుగుమందులు పిచికారి చేయాలని వంద రోజులు ప్రతి పంట దాటిన తర్వాత మాత్రమే సింథటిక్ పైరుత్రాయిడ్స్ వాడాలని తెలిపారు. అలాగే మినుము, మిరప పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వేమవరం గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి బి.హెచ్.వంశీ, యం.గోపి ,నాగరాజు ఆయిల్ ఫాం ఫీల్డ్ ఆఫీసర్ యస్.నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చెయ్యాలి తోటరాజా రమేష్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పురుషోత్తపట్నం, 31 వ వార్డులోని బైపాస్ రోడ్డులో గల స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేయవలసినదిగా స్థానిక ప్రజలు జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజ రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఉదయం తోట రాజా రమేష్ స్థానికులతో కలిసి స్మశాన వాటికను పరిశీలించి జంగిల్ క్లియరెన్స్ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి కోరడం జరిగింది. రెండు రోజుల్లో స్మశాన వాటికను శుభ్రపరుస్తామని కమిషనర్ తెలిపారు.

# అభాగ్యుల ప్రాణాలకు అండ సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**బాధిత కుటుంబానికి రూ.4 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు అందించిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎంతోమంది అభాగ్యుల ప్రాణాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఆస్పత్రులు తిప్పిన పంపిన వైకాపా అయిదేళ్ల పాలనకు పూర్తి భిన్నంగా కోరిన స్వల్ప వ్యవధిలోనే బాధితులకు మానవతా సాయం అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును బుధవారం ఓ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. చిలకలూరిపేటకు చెందిన మంచి తిరుమలయ్య, రాజేశ్వరి దంపతుల కవల పిల్లలు అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేయించారు. ఈ మేరకు సీఎం సహాయ నిధి నుంచి రూ. 4 లక్షల చెక్కు మంజూరు కాగా దానిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అడిగిన వెంటనే వేగంగా స్పందిస్తూ ఎంతో మంది ప్రాణాలు నిలబెడుతున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. మరీ ముఖ్యంగా గడిచిన నాలుగు నెలల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో విషమ పరిస్థితుల్లో ఉన్న ఎంతోమంది చిన్నారుల చిరునవ్వులను ఆయన కాపాడారని తెలిపారు. అలా వచ్చిన చెక్కులని బాధిత కుటుంబాలకు అందిస్తున్న సమయంలో ప్రజాప్రతినిధిగా ఉన్నందుకు ఒక మంచి పని చేస్తున్నామని మనసంతా సంతోషం, సంతృప్తితో నిండిపోతుందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# సాంప్రదాయ వంటలను డిజిటలైజ్ చేయండి

**▸ తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి**
**▸ విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం**




**గుంటూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ మీ ఇంట్లో ఉండే అమ్మమ్మల దగ్గర నుంచి వారి తరంలో సాంప్రదాయ వంటలను ఎలా తయారుచేసే వాళ్లో తెలుసుకుని, ఆ విధానాన్ని డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందించాలని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని " రైట్ టు ఫుడ్ ఫర్ ఏ బెటర్ లైఫ్ అండ్ బెటర్ ఫ్యూచర్" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలకు ప్రొటీన్లు కలిగిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో 70 సంవత్సరాలకు పైబడిన మహిళలను సంప్రదిస్తే.... వారు వివిధ రకాలైన వంటల తయారీ విధానాలను తెలియజేసారని పేర్కొన్నారు. ఈ వంటల తయారీ విధానం ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉందని వెల్లడించారు. అందులో ఇప్పటి తరం వారికి కొన్ని వంటలు కూడా తెలియకపోవడం చాలా బాధాకర మన్నారు. అందుకని విద్యార్థులు మీ ఇంట్లో ఉన్న అమ్మమ్మల దగ్గర నుంచి సాంప్ర దాయ ఆహారపు అలవాట్లను భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అందరూ "హీట్ అండ్ ఈట్" కాన్సెప్ట్‌కు అలవాటు పడుతు న్నారని, ఈ విధానం వలన దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలకు గురవుతారని పేర్కొన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండా లన్నారు. అందుకు మంచి ఆహారం, వ్యాయామం, నిద్ర అవసరమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండి, శ్రద్ధగా చదువుకునే విద్యార్థులు జీవితంలో ఏ అవకాశాన్న యినా అందిపుచ్చుకోగలరని, ఉన్నత శిఖరాలను చేరుకోగలరని వివరిం చారు. ప్రధానంగా నూతన సాంకేతి కతను అందిపుచ్చుకుని వారి వారి రంగాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలపై పట్టు సాధించ గలిగిన ప్రతి విద్యార్థి అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటారని తెలిపారు. జీవితంలో చివరి నిమిషం వరకు ఏదో ఒకటి కొత్తది నేర్చుకోవడానికి నిత్య విద్యార్థిలాగా ఉండాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడు తూ ఆకలి, పేదరికం, పోషకాహార లోపం వంటి సమస్యలను పరిష్కరిం చడమే ప్రధాన లక్ష్యాలుగా విద్యార్థులు నిర్దేశించుకోవాలన్నారు. సమాజంలో ఆకలి, కడుపు నిండా భోజనం లేకుండా ఉన్నవారికి సాయం చేయడంపై దృష్టి సారించాలన్నారు. అంతేకాకుండా ప్రజలందరికీ ఆహారం ప్రాముఖ్యత, ఆహార భద్రత, పోషకాహార ఆవశ్యకత, సక్రమమైన ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, డిబేట్, రెసిపీ రెవెల్యూషన్, పేపర్ ఎక్స్‌పో, పోస్టర్ డిస్ప్లే, ఫుడ్ ఫీస్ట్, సెన్స్ ద బెన్స్, యాక్ట్ ఎన్ యాక్ట్, గెట్ ద హింట్స్, ట్రెజర్ హంట్ వంటి పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల అపరిష్కృత సమస్యల పరిష్కార వేదిక జనవాణి

**పెంటేల బాలాజీ**



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ప్రజల కష్టాలను తీర్చటానికి, వారి అపరిష్కృత సమస్యల పరిష్కార వేదికగా జనవాణి నిలిచిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం బాలాజి జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో యలమంచలి జనసేన ఎమ్మెల్యేసుందరపు విజయ్‌కుమార్‌తో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నేతల దాష్టీకాలకు బలైన బాధితులు, పార్టీ భూ బకాసురుల కాటుకు విలవిలలాడిన సామాన్యులు పలువురు బాధితులు వచ్చి తమ సమస్యలను అందించారు. ,. అయిదేళ్లపాటు నోరెత్తలేక, కళ్లెదుటే నాటి పాలకులు చేసిన అరాచకాలను పంటి బిగువున ఓర్చుకున్న రాష్ట్ర ప్రజలు ధైర్యంగా ముందుకొచ్చి తమకు జరిగిన అన్యాయాలను ఏకరవు పెట్టారు. క్రమపద్ధతిలో ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకొని వచ్చిన వారి సమస్యలను సావధానంగా వింటూ వారిలో భరోసా కల్పించారు.ప్రజలకు.. అధికారులకు వారధిలా జనవాణి..ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ ఎవర్ని కదిలించినా గత అయిదేళ్లుగా జరిగిన దాడులు, దాష్టీకాలు, వైసీపీ పాలకుల పాపాలు బయటపడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో తమకు జరిగిన అన్యాయం పై న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలో తెలియక, న్యాయం జరగక అనేక మంది బాధితులు జనవాణికి ఫిర్యాదు చేస్తున్నారని వెల్లడించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ సాగించిన ఆరాచకాలు ఫిర్యాదుల రూపంలో వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పేజలకు దూరంగా మసలే వారని, వారిని కలవడానికి సైతం ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యేవారని వెల్లడించారు.అనేక సమస్యలకు పరిష్కారం దొరకక మధ్య వర్తులను ఆశ్రయించే వారని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉండగా ఇందుకు విభిన్నంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు వ్యవహరించారని, అందుకే వారు ప్రజాదరణ కోల్పోయారని చెప్పారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనల నుంచి ఉదయించిన జనవాణి... ప్రజల సమస్యలకు చక్కటి పరిష్కార వేదిక అని వెల్లడించారు.

# జగన్ ద్రోహానికి యువత బదులు చెప్పే సమయం వచ్చింది : తెదేపా నేతలు




**తెదేపా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ, ఆలపాటి, మక్కెన, ఏఎస్ రామకృష్ణ**

**వినుకొండ మేజర్ న్యూస్ :** దోపిడీ తప్ప ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, వారి ఆకాంక్షలే పట్టకుండా జగన్ చేసిన ద్రోహానికి యువత బదులు తీర్చుకునే సమయం వచ్చిందనీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్ల గల వై పని మెన్షన్ హాల్ నందు జరిగిన పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమానికి పలువురు ముఖ్య వ్యక్తులు పాల్గొని ప్రసంగించారు., తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, మక్కెన మల్లికార్జునరావు, ఏఎస్ రామకృష్ణ. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలోవచ్చిన అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుని మళ్లీ వైకాపాను లేవకుండా చేయాలనీ వారంతా పిలుపునిచ్చారు. వినుకొండలోని తిమ్మాయపాలెం రోడ్డులో ఉన్న వై కన్వెన్షన్ హాల్లో బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ, ఆనాడు జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే నియంత, అవినీతి పాలన మాకు వద్దని యువత ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ఎన్నికలు జరిగిన 3 ఎమ్మెల్సీ స్థానాల్లో తెదేపా అభ్యర్థులను గెలిపించారన్నారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ యువత ఐదేళ్ల వైసీపీ పాలన గుర్తుతెచ్చుకోవాలని కోరా రు. యువతను నిర్వీర్యం చేసి, గంజాయి రాష్ట్రంగా, మహిళలపై అత్యా చారాలు, ప్రతిపక్ష నేతను గొంతునొక్కే కార్యక్రమం, ఆఖరికి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించే పాలన ఇచ్చారన్నారు. ఈ రాష్ట్రంలో మళ్లా గత పాలన వాసన గానీ, గాలి గానీ తగలకుండా మనల్ని మనం రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజల భుజస్కందాలపైనే ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధి కేసులో ఎవరో ఆస్తులు అటాచ్ చేస్తే సీఎం చంద్రబాబుకు ఏం సంబంధమని, మళ్లీ జైలుకు వెళ్తారంటూ మసిపూసి మారేడుకాయలా మొసలికన్నీళ్లు కార్చుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జన రావు 4నెలల కూటమి పాలనలో ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారని, వారితోపాటు ఉద్యోగులు కూడా ఒకటో తేదీనే జీతాలు తీసుకుంటూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇక్కడ 10 వేల పట్టభద్రుల ఓట్లు ఉంటాయని, ప్రతి ఇంట్లో ఒక పట్టభద్రుడు ఉన్నారని, వారందరిని ఓటర్లుగా చేర్చి ఓటు వేయించే బాధ్యత కూటమి శ్రేణులదే అని చెప్పారు. 90 శాతం ఓట్లు ఆలపాటి రాజాకే పడతాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రానికి అణుబాంబు వేసినంత నష్టం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా కూటమి గెలిచి తీరాలన్నారు. తద్వారా 2029లో మళ్లీ కూటమే వస్తుందనే నమ్మకం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ఒక కానుకగా ఆలపాటి రాజాకు అద్భుతమైన విజయాన్ని మనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జానసేన నియోజకవర్గ సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్, ఉమ్మడి జిల్లాల కన్వీనర్ జనసేన పార్టీ నిశంకర శ్రీనివాసరావు, బిజెపి నాయకులు మేడం రమేష్, టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, రాపర్ల జగ్గారావు, పఠాన ఆయుబ్ ఖాన్,గుంటూరు సాంబశివరావు, ముత్తినేని ఏడుకొండలు, భూపతి, మాదినేని ఆంజనేయులు, పీ.వీ సురేష్ బాబు, దాసరి కోటేశ్వరరావు, గోరంట్ల హనుమంతరావు, గుంజి కాలింగ్ రాజు, వజ్రాల కృష్ణారెడ్డి, తిరుమల శెట్టి బాలయ్య, నియోజకవర్గంలోని ఐదు మండలాల టిడిపి విభాగాల కమిటీ సభ్యులు టిడిపి నాయకులు ఓటర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో పల్లెలు : ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశాన్ని నెరవేర్చి తీరుతామని, పేదలకు, రైతులకు, మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనిశాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం ముప్పాళ్ళ మండలంలో జరిగిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టేశాడని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందన్నారు.మళ్ళీ మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయని వివరించారు. లిపల్లె పండుగ - ప్రగతికి అండగా వారోత్సవాలలో భాగంగా "ముప్పాళ్ల గ్రామంలో రూ.10 లక్షలు" "మాదల గ్రామంలో రూ.37 లక్షలు" రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి డ్రైన్స్ మరియు సీసీ రోడ్లకు కన్నా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి జె విలియమ్స్, డిటి లక్ష్మీప్రసాద్, ఉపాధి హామీ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# ప్రత్తిపాటి శరత్ జన్మదినం సందర్భంగా ఉచిత మెగా వైద్యం






**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కుమారుడు భవిష్యత్తు రాజకీయ యువ నాయకులు శరత్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చిలకలూరిపేట తూర్పు మాలపల్లెలో తెలుగుదేశం పార్టీ, టీఎంటీ యూత్ ఆధ్వర్యంలో బుదవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కాటూరి వైద్య కళాశాల వైద్యుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి తమ ఇంట్లో పుట్టినరోజు వేడుకలు చేసు కునే అలవాటు ఎప్పుడూ లేదని, శరత్ కూడా ఇండియాలో లేరన్నారు. అబ్బాయి పుట్టినరోజు సందర్భంగా టీఎంటీ యూత్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గాను పేరుపేరునా వారందరిని అభినందిస్తున్నానని తెలిపారు. ఇక్కడున్న పేదలందరికి కాటూరి వైద్య కళాశాల ఆస్పత్రిలో ఎంటువంటి వైద్యం, శస్త్రచికిత్సలకు ఎంత ఖర్చు అయినా సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు వస్తున్నాయన్నారు. ఈ శిబిరంలో నిర్వహించిన పరీక్షల్లో ఎవరికైనా వైద్యం అవసరమైనా ముందుగానే సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు తీసుకొస్తున్నామని భరోసా ఇచ్చారు. ఇటీవలే వైద్య చికిత్స పొందిన ఒక కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని దరఖాస్తు పంపితే రూ.4 లక్షలు వచ్చాయని తెలిపారు. ఆ చెక్కును కూడా బాధిత కుటుంబానికి అందించామన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఈ ఉచిత వైద్య శిబిరంలో దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారు ఉన్నా వారందరిని కాటూరి వైద్య కళాశాలలో పూర్తి ఆరోగ్యవంతులుగా చేసేలా సేవలు అందిస్తామని తెలిపారు. వైద్య శిబిరానికి కాటూరి సుబ్బారావు, ఆ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు, సిబ్బంది అందరిని పేరుపేరునా అభినందిస్తున్నామని తెలిపారు.

## ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని వ్యక్తి మృతి



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం పాల్వాయి జంక్షన్ సమీపంలో మాచర్ల - గుంటూరు రహదారిపై చోటుచేసుకుంది. ప్రమాద వివరాలిలా ఉన్నాయి.. పాల్వాయి జంక్షన్ నుండి పాల్వాయిగేట్ లోని తన ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరిన జవిశెట్టి శ్రీను (40)ను మాచర్ల నుండి గుంటూరు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. బస్సు ఒక్కసారిగా ఢీకొనటంతో శ్రీను తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పొలం పనులు చేసి జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య వెంకటేశ్వరమ్మ, ఇద్దరు సంతానం ఉన్నారు. పోలీసులు ఘటనస్థలికి చేరుకొని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కాగా ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ డ్రైవర్ ముత్తయ్య పోలీసుల అదుపులో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు అండగా

**- ఎమ్మెల్యే గళ్ళ మాధవి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ప్రజలకు అండగా ఉండి, వారికి జవాబు దారి తనతో ఉండే ఏకైక ప్రభుత్వం ఎన్డియే కూటమి ప్రభుత్వమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొనారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ... "మీరు ఏ సమస్యతో వచ్చారు" అని వారిని ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను వింటూ, సమస్యలు వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారికి రెఫర్ చేశారు. ప్రతి రోజు ప్రజలు పార్టీ కార్యాలయానికి వచ్చి అనేక సమస్యలు తెలియజేస్తున్నారని, ప్రజల నుంచి వచ్చిన వినతులన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసిన మాచర్ల బుజ్జి



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను వినుకొండ పట్టణంలోని వై కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర దళిత గిరిజన ఎన్టీఆర్ వైద్య మిత్ర కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి కలిశారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న రెండు వేల మంది వైద్య మిత్రాలు ఉన్నారని 17 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని అందరం పీజీ డిగ్రీ చదివిన విద్యార్థులు ఈ పథకంలో పనిచేస్తున్నారని వీరికి ఇచ్చే అతి తక్కువ వేతనంతో కుటుంబ గడవడం చాలా కష్టంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కలిసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రితో మాట్లాడి సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కేడర్ ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరలో పరిష్కారం అయ్యే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని మీకు తప్పకుండా న్యాయం జరుగుతుందని వారు హామీ ఇవ్వడం జరిగినది. కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు అందరికీ న్యాయం చేకూర్చాలని వారిని అభ్యర్థించడం జరిగినది బుజ్జి తెలిపారు. కార్యక్రమంలో డీఈవో సాగర్ శావల్యపురం మాజీ జెడ్పిటిసి రవికుమార్ యార్డ్ డైరెక్టర్ యోహాను తదితరులు ఉన్నారు.

## డ్రైవర్‌కు గుండెపోటు.. పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో ఆర్టీసీ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది. బాపట్ల జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు రేపల్లె నుంచి చీరాల వెళ్తుండగా కర్లపాలెం వద్ద డ్రైవర్ సాంబశివరావుకు గుండెపోటు వచ్చింది. బస్సు వేగాన్ని తగ్గించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ మాత్రం మృతిచెందారు. బస్సు అదుపుతప్పే సమయంలో సైకిల్‌ను ఢీకొట్టడంతో ఒకరికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు.

## కాబోయే అమ్మలకి అవగాహన కల్పిద్దాం
## బ్రెస్ట్ క్యాన్సర్‌ని నిర్మూలిద్దాం

- అమ్మపాలు అమృతం అని వారోత్సవాలు చేసుకునే మనం
- అమృతాన్ని ఇచ్చే అమ్మని అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాల్సిన సమయం ఇది
- బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ నెల సందర్భంగా డాక్టర్ బైరపునేని స్రవంతితో..

# అమ్మ రొమ్మును కేన్సర్ నుంచి కాపాడుదాం..

బ్రెస్ట్ క్యాన్సర్.. చాపకింద నీరులా విస్తరిస్తున్న ఈ సమస్య రోజురోజుకీ తీవ్రమవుతూ మహిళల ప్రాణం తీస్తోంది.. అవగాహన లేమి కారణంగా చాలా ఈ మహమ్మారి బారిన పడుతున్నారు. అందుకే ముందు నుంచే మహిళలు ఈ సమస్య పట్ల అవగాహనం పెంచుకోవడం చాలా అవసరం. ఈ వ్యాధి లక్షణాలను ముందు గానే గుర్తించడం వల్ల సమస్య గురించి ముందునుంచే జాగ్రత్త పడొచ్చు. మరి ఆ లక్షణాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. రొమ్ము క్యాన్సర్ 2040 నాటికి సంవత్సరానికి లక్షల మరణాలకు కారణమవుతుంది.. నివేదిక2020 చివరి వరకు ఐదేళ్లలో 7.8 మిలియన్ల మంది మహిళలు రొమ్ము క్యాన్సర్‌తో బాధపడు తున్నారని అదే సంవత్సరం 685,000 మంది మహిళలు ఈ వ్యాధితో మరణించారని పేర్కొంది.



**స్రవంతి బైరపునేని**
ప్రముఖ ఆంకాలజిస్ట్
అరియా క్యాన్సర్ సెంటర్
లలితసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

### పురుషులు కూడా రొమ్ము క్యాన్సర్ రావటం

అరుదైనప్పటికీ (0.5–1% సంభవం), పురుషులు రొమ్ము క్యాన్సర్‌ను అభివృద్ధి చేయవచ్చు. ప్రమాద కారకాలు కుటుంబ చరిత్ర మరియు ఈస్ట్రోజెన్ స్థాయిలను పెంచే పరిస్థితులు. స్వీయ-పరిశీలన మరియు హెచ్చరిక సంకేతాల గురించి తెలుసుకోవడం యొక్క అదే సూత్రాలు పురుషులకు వర్తిస్తాయి, ముందస్తుగా గుర్తించడం కూడా అంతే ముఖ్యమైనది.

### సర్వైవర్స్ రెండో క్యాన్సర్ రిస్క్‌లో ఉన్నారు

చికిత్స దుష్ప్రభావాలు లేదా BRCA1 మరియు BRCA2 ఉత్పరివర్తనలు వంటి జన్యుపరమైన కారకాల కారణంగా రొమ్ము క్యాన్సర్ బతికి ఉన్నవారు రెండవ క్యాన్సర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందుకే విజయవంతమైన చికిత్స తర్వాత కూడా కొనసాగుతున్న విజిలెన్స్ మరియు రెగ్యులర్ స్క్రీనింగ్‌లు చాలా ముఖ్యమైనవి.

**ప్రతిమహిళ..** కూడాతప్పనిసరిగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలి. సగటు ప్రమాదం ఉన్న మహిళలు 40 సంవత్సరాల వయసులో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ని ప్రారంభించాలి. 70 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి సంవత్సరం చేయించాలి. అప్పుడు అది ఆప్షనల్ అవుతుంది.

### అన్ని రొమ్ము గడ్డలూ క్యాన్సర్ కావు

మీ రొమ్ములో ఒక ముద్దను కనుగొనడం చాలా భయంకరంగా ఉంటుంది, ఈ గడ్డలలో ఎక్కువ భాగం-ముఖ్యంగా యువతులలో-నిరపాయమైనవి (క్యాన్సర్ లేనివి). అయితే, మీరు 40 ఏళ్లు పైబడినట్లయితే, ఏదైనా కొత్త గడ్డను త్వరగా అంచనా వేయాలి. రొమ్ము క్యాన్సర్ ఇప్పటికీ యువ మహిళల్లో సంభవిస్తుందని గుర్తుంచుకోవడం కూడా ముఖ్యం, కాబట్టి ఏ వయస్సులోనైనా అప్రమత్తత కీలకం.

### అత్యంత మనుగడలో ఉన్న క్యాన్సర్లలో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటి

ముందస్తుగా గుర్తించడం మరియు చికిత్స చేయడంలో పురోగతితో, రొమ్ము క్యాన్సర్ మనుగడ రేటు గణనీయంగా మెరుగుపడింది. క్యాన్సర్ రకం మరియు దశపై ఆధారపడి మనుగడ అవకాశాలు మారుతూ ఉంటాయి, అయితే మొత్తంమీద, రోగ నిరూపణ గతంలో కంటే మెరుగ్గా ఉంది.

### రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు

భయపడవద్దు - ముందస్తుగా గుర్తించడం అన్ని తేడాలను చేస్తుంది. చురుకుగా ఉండండి, సమాచారంతో ఉండండి మరియు మీ ఆరోగ్యానికి బాధ్యత వహించండి. రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే పట్టుకుంటే నయం అవుతుందని గుర్తుంచుకోండి

### రొమ్ము తొలగింపు మాత్రమే శస్త్రచికిత్స ఎంపిక కాదు

మాస్టెక్టమీ మాత్రమే చికిత్స ఎంపిక కాదు. నేడు, పాక్షిక మాస్టెక్టమీ లేదా లంపెక్టమీ వంటి రొమ్ము-సంరక్షణ శస్త్రచికిత్సలు ఉన్నాయి, ఇక్కడ క్యాన్సర్ కణజాలం మాత్రమే తొలగించబడుతుంది, వీలైనంత ఎక్కువ ఆరోగ్యకరమైన కణజాలాన్ని కాపాడుతుంది. చనుమొన-స్పేరింగ్ మరియు స్కిన్-స్పేరింగ్ మాస్టెక్టమీలు కూడా ఉన్నాయి. రొమ్ము పునర్నిర్మాణం తరచుగా రొమ్ము తొలగింపుతో ఏకకాలంలో చేయబడుతుంది, శరీర ఇమేజ్‌ని కాపాడుకోవడానికి మరిన్ని ఎంపికలను అందిస్తుంది. రొమ్ము క్యాన్సర్లలో 5-10% మాత్రమే వంశపారంపర్యంగా ఉంటాయి జనాదరణ పొందిన నమ్మకానికి విరుద్ధంగా, రొమ్ము క్యాన్సర్ ఉన్న చాలా మంది మహిళలు ఈ వ్యాధిని వారసత్వంగా పొందలేదు. కుటుంబ చరిత్ర ప్రమాదాన్ని పెంచుతుంది, కానీ ఇది హామీ కాదు. మీకు రొమ్ము క్యాన్సర్ ఉన్న దగ్గరి బంధువులు ఉంటే, మీరు ముందుగానే స్క్రీనింగ్ ప్రారంభించి, జన్యు పరీక్ష చేయించుకోవాలి. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న మొదటి-స్థాయి బంధువు (తల్లిదండ్రులు, తోబుట్టువులు లేదా బిడ్డ) ఉన్న స్త్రీకి అది వచ్చే అవకాశం దాదాపు రెండింతలు ఉంటుంది. చాలా మంది దగ్గరి బంధువులు దీనిని కలిగి ఉంటే, మీ ప్రమాదం

## వాస్తవాలు చెప్పండి, సచివాలయం స్లాబ్ కూలిన ఘటనపై, వైసీపీ శ్రేణుల ఆగ్రహం

**తెనాలి టౌన్ న్యూస్ :** పట్టణం లోని చిన్నారావురు తోట లో గల, 13 వ వార్డు సచివాలయం నందు, స్లాబ్ కూలిన ఘటన పై నిజానిజాలు తెలుసుకోకుండా, ఆంధ్రజ్యోతి పత్రిక, వాస్తవాలు విస్మరించి,అవాస్తవాలు ప్రచురించిందని, వైసీపీ నాయకులు, ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగతా పత్రికలు వాస్తవానికి దగ్గరగా ప్రచురించగా, ఆంధ్రజ్యోతి పత్రిక మాత్రం,ఈ విషయాన్ని పూర్తిగా వక్రీకరించిందని వారు మండిపడ్డారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ భవన నిర్మాణం, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరగలేదని, అంతకుముందు ఉన్న, కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలో జరిగిందని,అప్పటి కాంట్రాక్టర్ నాసిరకం సామాగ్రి వాడటం వల్ల,స్లాబ్ కూలిందన్న విషయాన్ని సదరు ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతినిధులు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్ షేక్ దుబాయిబాబు, పట్టణ అధికారప్రతినిధి అక్కిదాసు కిరణ్, బీసీ నాయకులు పెదలంక వెంకటేశ్వరరావు,షేక్ ఖాజా, షేక్ జాకీర్,కసుకుర్తి నాగమల్లేశ్వరరావు, వంపుగల్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

## కమిషనర్ పులి శ్రీనివాసులు





**గుంటూరు (కార్పొరేషన్):** గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామని, అధికారులు, సిబ్బంది పనితీరు మార్చుకొని విధుల పట్ల అంకిత భావంతో కృషి చేయకుంటే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. పట్టాభిపురం మస్టర్ పాయింట్ ని బుధవారం ఉదయం 5:30 గంటలకు తనిఖీ చేసి, కార్మికుల హాజరు, సెలవుల నమోదు రిజిస్టర్లను పరిశీలించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించడం కోసం 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామన్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ద్వారా నగరంలో మార్పు కనిపించాలని, అందుకు తగిన విధంగా అధికారులు, సచివాలయ కార్యదర్శులు, ప్రజారోగ్య కార్మికులు కృషి చేయాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం హెచ్చరించారు. పట్టాభిపురం మస్టర్ పాయింట్ లో కార్మికులు సెలవులు తీసుకున్న రోజులకు, రిజిస్టర్ లో నమోదు చేసిన రోజులకు వ్యత్యాసం గమనించి, ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని విధానంలో మార్పు రావాలని, ప్రజారోగ్య కార్మికులకు ఉదయం 5:30, మధ్యాహ్నం 2:30 గంటలకు మస్టర్ కార్యాలయంలోనే కార్యదర్శులు ఐరిష్ ద్వారా హాజరు తీసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ శానిటేషన్ పర్యవేక్షణ అధికారులు తప్పనిసరిగా మస్టర్ పరిశీలించడం, క్షేత్ర స్థాయిలో పారిశుధ్య పనులను తనిఖీ చేయాలన్నారు. అనంతరం అరండల్ పేట మెయిన్ రోడ్ డ్రైన్లలో పూడిక తీత పనులను పరిశీలించి, పూడికతీత సమగ్రంగా చేపట్టాలన్నారు. డ్రైన్ల మీద ఆక్రమణలు, ర్యాంప్ లు ఉంటే తొలగించుకోవాలని సదరు యజమానులకు తెలియచేయాలని, వారు స్పందించకుంటే వాటిని పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. లాలాపేటలో పలు ప్రాంతాలను పరిశీలించి డ్రైన్ లు రోడ్ క్రాసింగ్ పాయింట్ల వద్ద కల్వర్ట్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని, అంతర్గత డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో స్పెషల్ శానిటేషన్ పర్యవేక్షణ అధికారులు సుందర్రామిరెడ్డి, నాగ భూషణం, రమేష్ బాబు, కార్పొరేటర్ చిష్టి, ఏఈ సునీల్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాస్కర్, ఐజాక్, మనోహర్ బాబు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.